# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 26 డిసెంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 12


## ఘనంగా కార్పొరేటర్ జగన్ జన్మదిన వేడుకలు



2



### అందరిపై మైసమ్మతల్లి

# ఆశీస్సులుండాలి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** మైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం, నవాబుపేట మండలం నారేగూడ గ్రామంలో మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ప్రతేక్య పూజలు నిర్వహించారు. గ్రామంలో ప్రజల సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరారు. ఈ ఉత్సవాల్లో జోగిని శ్యామల బోనమెత్తి నృత్యంతో అలరించింది. గ్రామంలో ని ప్రజలంతా భక్తి తో అమ్మవారికి బోనం, నైవేద్యం, సమర్పించి తమ కుటుంబాలను చల్లగా చూడాలని,అమ్మవారికి బోనాలు సమర్పించి తమ భక్తి చాటుకున్నారు. హుషారెత్తించే గీతాలు.. జానపదగేయాలు.. డప్పువాయిద్యాలు.. పోతరాజుల వీరంగం.. నృత్యాలు చేస్తూ పాతనగర వాసులు బోనాల పండుగను అత్యంతవైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







### మెదక్ చర్చితో తనకు విడదీయరాని

# అనుబంధం

- సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి
- మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మెదక్ ప్రతినిధి డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** మెదక్ చర్చితో తనకు విడదీయరాన్ని అనుబంధం ఉందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ సిఎస్ఐ లో జరిగిన క్రిస్టమస్ వేడుకలు చర్చి ఏర్పటై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగిన శతాబ్ది వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌లు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగ నిర్వహించుకోవడం సంతోషం గా ఉందన్నారు. ప్రజలందరికి భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వందేళ్లు పూర్తి చేసుకుని మెదక్ చర్చి ఒక గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందింది అన్నారు. అలాంటి చర్చి అభివృద్ధికి అవసరమైన నిధులు మా ప్రభుత్వం విడుదల చేసింది అన్నారు. ఈ చర్చికి తనకు గొప్ప అనుబంధం ఉంది అని పీసీసీ అధ్యక్షుడుగా ఇక్కడికి వచ్చి ఏసుక్రీస్తు ఆశీస్సులు తీసుకున్నానని అప్పుడు జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాను వచ్చే ఏడు ముఖ్యమంత్రి హోదాలో చర్చికి రానున్నట్లు ఆరోజే తెలిపిన తెలిపినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం శతాబ్ది ఉత్సవాలతో పాటు భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇవాళ ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం మిగతా2లో

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి

# నోటీసులు

వివరాలు 2లో

### తనపై అక్రమంగా కేసు పెట్టి

# జైలుకు పంపారు



పైశాచిక ఆనందం పొందుతున్న రేవంత్

మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి





# ఘనంగా కార్పొరేటర్ జగన్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు, కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ జగన్ జన్మదిన వేడుకలు వారి స్వగృహం వద్ద కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు ముఖ్య నేతల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ జగన్ జన్మదిన వేడుకలకు బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్య అతిథిగా హాజరై పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, గోవర్ధన్, ఆంజనేయులు, రవికాంత్, శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపారు

- పైశాచిక ఆనందం పొందుతున్న రేవంత్
- మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** కావాలనే సీఎం రేవంత్‌రెడ్డి తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపించారని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. లగచర్ల దాడి ఘటనలో తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని మండిపడ్డారు. 37 రోజులు జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందారని అన్నారు. లగచర్ల ఘటనలో కేటీఆర్‌ను కూడా ఇరికించే ప్రయత్నం చేశారని పట్నం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఓట్లు వేసి గెలిపించిన రైతులకు బేడీలు వేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అని ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని రేవంత్ రెడ్డికి సూచించారు. రైతుబంధుపై పెద్ద పెద్ద మాటలు చెప్పి మాట తప్పారని రేవంత్ రెడ్డిని పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. అల్లు అర్జున్ అంశంపై గంటసేపు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడారని పేర్కొన్నారు. కానీ రైతుల సమస్యలపై మాట్లాడమంటే సభను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.

# మెదక్ చర్చితో తనకు విడదీయరాని అనుబంధం





**(మొదటిపేజీ తరువాయి..)**

అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధిక లబ్ది జరుగుతుందన్నారు. పేదలకు అందించే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లోనూ వారికి ఎక్కువ మంది లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. ఆనాడు క్రిస్టియన్ మెషినరీలు విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించినట్లు తెలిపారు. ఆ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ని తీసుకొచ్చింది అన్నారు. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు చేపట్టినట్లు తెలిపారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుంది అన్నారు. అందులో భాగంగా 2918.50 లక్షలతో మెదక్ చర్చి లో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్కు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి ,ఎల్లారెడ్డిఎం ఎల్ ఏ మదన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి, శాసనసభ్యులు మదన్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులు

**హైదరాబాద్,డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బంజారాహిల్స్ పోలీసులు నోటిసులు ఇచ్చారు. గురువారం ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. బంజారాహిల్స్ సీఐ విధులకు ఆటంకం కలిగించారనే కేసులో విచారణకు హాజరుకావాలని ఈ నోటీసులిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై ఈ నెల 4వ తేదీన బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు 20మంది అనుచరులపై సైతం కేసు నమోదైంది. విధులను అడ్డగించడంతో పాటు బెదిరింపులకు దిగారని ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి కలిసి తన ఫోన్‌ని ట్యాప్ చేస్తున్నారని.. వీరిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేసేందుకు ఈ నెల 4వ తేదీన పాడి కౌశిక్ రెడ్డి పీఎస్‌కి వెళ్లారు. బంజారాహిల్స్ ఏసీపీకి ఉదయం ఫోన్ చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు రమ్మన్నారని.. తాను స్టేషన్‌కు వెళ్లేకన్నా ముందే ఏసీపీ వెళ్లిపోయారని.. సీఐ సైతం వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తే తనతో పార్టీ కార్యకర్తలు ప్రశ్నించానని



పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా సీఐ ప్రవర్తించారని.. డీజీపీ కన్నా ఎక్కువ ప్రోటోకాల్ ఎమ్మెల్యేకు ఉంటుందని .. పదవులు లేని సీఎం సోదరులకు పోలీసులు వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రిజర్వేషన్లపై అభ్యర్థుల్లో గుబులు

**నిజామాబాద్,డిసెంబర్25 (నినాదం న్యూస్):** గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టిసారించింది. మరోవైపు పంచాయతీ రిజర్వేషన్లు స్థానిక పార్టీ నేతలను టెన్షన్ పెడుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరితో సర్పంచ్ పదవీ కాలం ముగియగా అప్పటి నుంచి పల్లెల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తున్న సంగతి తెలిసిందే. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో యంత్రాంగంతో పనులు చేయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా పంచాయతీ ఎన్నికలకు రెడీ అయింది. బీసీ రిజర్వేషన్ పెంచడానికి కులగణన చేపట్టి బీసీ కమిషన్, డెడికేటెడ్ కమిషన్ను అపాయింట్ చేసింది. ప్రతి పనీ పార్టీలకు తెలిసేలా పారదర్శకంగా చేస్తున్నారు. నోటిఫికేషన్ వచ్చే టైంకు అన్నీ సిద్ధం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇసి అందుతున్న ఆదేశాలను ఎప్పటికప్పుడు గ్రౌండ్‌లో అమలు చేస్తూ రిపోర్టు పంపుతున్నారు. రిజర్వేషన్‌లు ఎలా ఉంటాయోనని రాజకీయ పార్టీల్లో చర్చ జరుగుతోంది. పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలు పేపర్ బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తారు. బ్యాలెట్ పేపర్



పై సింబల్స్ మాత్రమే ఉంటాయి. వాటిపై పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఉండవు. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులే తమకు కేటాయించిన గుర్తులు ప్రచారం చేసుకుంటారు. నిబంధనలను అనుసరించి ఇప్పుడు మొత్తం 30 గుర్తులతో బ్యాలెట్‌లు రూపొంద నున్నాయి. గత ఎలక్షన్‌లో బ్యాలెట్‌పేపర్ల కోసం ఉపయోగించిన బాక్స్‌ల రిపేర్లకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జడ్పీ ఆఫీస్?లో భద్రపర్చిన పోలింగ్ బాక్స్‌ల్లో అదనంగా ఉన్నవాటిని వారం కింద పొరుగు జిల్లాలకు తరలించారు. పెంచిన15 గ్రామ పంచాయతీలు కలిపి జిల్లాలో మొత్తం 545 పంచాయతీలు, 5,022 వార్డుల్లో ఎన్నికలు జరుగుతాయి. ఓటర్లుగా 8,30,580 తేలారు. వారిలో పురుషులు 3,87,017, మహిళలు 4,43,548, ఉన్నారు. ప్రతి 600 మందికి ఒక పోలింగ్ సెంటర్ చొప్పున మొత్తం 5,053 సెంటర్లను ప్రకటించారు. ఆ లిస్టును ఎంపీడీవో, గ్రామ పంచాయతీ ఆఫీసుల్లో అంటించారు. ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సౌకర్యాలు కల్పిస్తారు.

# ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు






**మహేశ్వరం, డిసెంబర్ 25 (నినాదం న్యూస్)** క్రైస్తవ సోదరులు ఎంతో ఉత్సాహంగా ఘనంగా జరుపుకునే క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని అంబరాన్ని అంటేలా రేవ్ ఆర్. మానుజ రేవ్ డాక్టర్ ఆర్. భీముడు నాయక్ అన్నారు. బుధవారం యాకుత్ పురా నియోజకవర్గం ఐ ఎస్ సదన్ డివిజన్ సింగరేణి కాలనీ పరిధిలోని గల ఫెయిత్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవ్ డాక్టర్ ఆర్. భీముడు నాయక్, పాస్టర్ అసోసియేట్ రేవ్ ఆర్. మంజుల నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. చర్చిల్లో క్రిస్మస్ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా ప్రార్ధనలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన స్పీకర్ బ్రదర్ భాస్కర్ తో కలిసి క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. కాండిల్ లైటింగ్ ప్రోగ్రామ్ మరియు యేసు క్రీస్తు జన్మదిన వేడుకలో కేక్ కటింగ్ అత్యంత వైభవంగా నిర్వహించారు. పాస్టర్ స్పీకర్ బ్రదర్ భాస్కర్ కు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డితో నే అభివృద్ధి పథకాలు సాధ్యమన్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ పేదవారికి కొత్త బట్టలు వేసుకొని పండుగలు ఆనందంగా జరుపుకోవాలని సీఎం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్ని పండుగలను ఆనందంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 30న హకీంపేట్‌లో సిపిఎం సభ

## ● కార్యదర్శి ఆర్.మైపాల్

**కొడంగల్, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** ఈనెల30న దుద్యాల మండలంలోని హకీంపేట్-పోలేపల్లి గేట్ వద్ద సిపిఎం సభ జరగనున్నట్లు ఆపార్టీ జిల్లా కార్యదర్శి ఆర్.మైపాల్ అన్నారు. ఈసందర్భంగా ఆయన లగచర్ల, రోటిబండ తాండ, పులిచర్ల తాండ, హకీంపేట్ గ్రామాల్లో తిరుగుతూ సభ కు సంబంధించిన కరపత్రాలు రైతులకు పంచారు. గత నెలలో ప్రభుత్వ అధికారులపై దాడి జరిగిన ఘటనలో ఈప్రాంత వాసులను రాష్ట్ర ప్రభుత్వం నిర్భందించిందనీ, అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు లు చేసిందని, ఈవిషయంలో సిపిఎం వామపక్షాలు ఇక్కడి ప్రాంతంలో పర్యటించి, వాస్తవాలను గ్రహించి, ప్రభుత్వానికి సూచనలు చేసి,ఫార్మా కంపనీ రద్దుచేయాలని, నిర్భందాన్ని తొలగించి, జైలులో ఉన్న రైతులందరినీ విడుదల చేయడంలో సిపిఎం కృషి ఎంతో ఉందన్నారు.ఫార్మా కంపనీ రద్దు చేసిన ప్రభుత్వం ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు కు ప్రజల నుంచి బలవంతంగా భూసేకరణ చేయరాదని సిపిఎం పార్టీ తరపున సభ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన అన్నారు. ఈసభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం హాజరు కానున్నారనీ, కావున ఈప్రాంత రైతులు, ప్రజలు, వామపక్షాలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



# కావాలనే బీజేపీ కుట్రలు చేస్తుంది

## ● ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** కావాలనే బీజేపీ కుట్రలు చేస్తుందని, పత్రికల్లో వచ్చిన పబ్లిక్ నోటీసులు తప్పుడువని, అదంతా బీజేపీ కుట్ర అని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి అన్నారు. ఆప్ ప్రభుత్వాన్ని బ్లేమ్ చేయడం కోసం బీజేపీ నేతలు కొంతమంది అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆ పబ్లిక్ నోటీస్‌లు వచ్చేలా చేశారని ఆమె ఆరోపించారు. మహిళా సమ్మాన్ యోజన, వృద్ధులకు ఉచిత వైద్యం అందించే సంజీవని యోజన పథకాలను నోటిఫై చేయలేదని ఇవాళ ఢిల్లీ ప్రభుత్వం పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసింది. ఆ నోటీస్ ఢిల్లీలోని అన్ని ప్రధాన పత్రికల్లో అచ్చయ్యింది. దాంతో ఎన్నికల్లో ఓట్ల కోసం హామీలు ఇచ్చిన కేజ్రీవాల్.. ఇప్పుడు వాటిని తుంగలో తొక్కుతున్నారని, మహిళా సమ్మాన్ యోజన పథకాన్ని నోటిఫై చేయలేదని ఆప్ సర్కారు పబ్లిక్ నోటీస్ ఇవ్వడం ద్వారా ప్రజలకు ఇచ్చిన మాట తప్పిందని బీజేపీ నేతలు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఢిల్లీ సీఎం అతిషి స్పందించారు. బుధవారం వార్తా పత్రికల్లో అచ్చయిన పబ్లిక్ నోటీస్‌లు తప్పుడువి. బీజేపీ నేతల ఒత్తిడి మేరకు ప్రభుత్వంలోని కొందరు అధికారులు ఆ నోటీస్‌లు ఇచ్చారు. ఇదంతా బీజేపీ కుట్ర. ఈ తప్పుడు



నోటీస్ ఇచ్చిన అధికారులపై పాలనా యంత్రాంగం, పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారు. మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన పథకాలు ఇప్పటికే ప్రజా బాహుళ్యంలోకి వెళ్లాయి. వాటిని కచ్చితంగా అమల్లోకి తీసుకొస్తాం' అని సీఎం అతిషి హామీ ఇచ్చారు.

## ఘనంగా వాజ్‌పేయి జయంతి

**మహేశ్వరం, డిసెంబర్ 25 (నినాదం న్యూస్)** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామంలో మాజీ భారత ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజపేయి 100 వ జయంతి సందర్భంగా భారతదేశంలో వారు చేసిన సేవలకు గుర్తింపుగా రక్తదానం చేసిన బిజెపి నాయకులు మైసిగండి సభావట్ రాందాస్ నాయక్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జాతీయ ఓబిసి కమిషన్ సభ్యుడు టైగర్ తల్లోజు ఆచారి మరియు వివిధ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మన్యా నాయక్ బిజెపి నాయకులు వెంకటేష్, మహేష్, శ్రీశైలం గౌడ్, ఎల్ హెచ్ పి ఎస్ రాథోడ్ శ్రీను, కళ్యాణ్ నాయక్, భాస్కర్, భగీరథ నాయకులు అభిమానులు కార్యకర్తలు సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## క్రిస్మస్ సోదరులకు శుభాకాంక్షలు




**మహేశ్వరం, డిసెంబర్ 25 (నినాదం న్యూస్)** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లో 13వ డివిజన్ మల్లాపూర్ లోని బాలాజీ నగర్ లో సుజనా గారి ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ప్రజలందరు శాంతి, సహనం, కరుణా కల్గి ఉండాలని బోధించిన జీసస్ మాటలు అనుసరించలని క్రిస్టియన్ సోదరి సోదరకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్ పాషా, స్టీఫెన్ అభిమానులు పెద్దలు కుటుంబ సభ్యులు స్నేహితులు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు

## కూన శ్రీశైలం గౌడ్‌ను సన్మానించిన రంగానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128 డివిజన్ రంగానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ, మీ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బందారు వరప్రసాద్, ఉపాధ్యక్షులు రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రావు, కోశాధికారి సరోజ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, గుమ్మడి రామకృష్ణ, మహేష్, పద్మజా రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఫోన్ 15.. రూ.26999కే.. ఫ్లిప్‌కార్టు బంపర్ ఆఫర్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ సంస్థకు చెందిన ఐఫోన్లను కొనుగోలు చేయాలని ప్రతి ఒక్కరూ కలలు కంటుంటారు. అయితే, ఆ కలలు అందరికీ నెరవేరవు. అందుకు కారణం సాధారణ ఫోన్లతో పోలిస్తే ఐఫోన్ ధరలు చాలా ఎక్కువగా ఉండడమే. దీంతో కొందరు బెస్ట్ డిస్కౌంట్స్ కోసం ఎదురుచూసి వాటిని సొంతం చేసుకుంటుంటారు. అలాంటి వారికి ఓ గుడ్ న్యూస్. గతేడాది మార్కెట్‌లోకి వచ్చిన ఐఫోన్ 15 (128)పై ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ ఊహించని డీల్‌ను ప్రకటించింది. రూ.69,990 విలువైన ఈ ఫోన్‌ను రూ.27వేలకే అందిస్తోంది. సాధారణంగా 15 128 ధర రూ.69,990. ఈ ప్రీమియం డివైజ్ ఇప్పుడు పలు డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లను కలుపుకుని కేవలం రూ. 26,999కే ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంది. ఎక్స్ఛేంజ్‌లో గరిష్ఠంగా రూ.31,500 వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని ఫ్లిప్‌కార్ట్ కల్పించింది. అందుకోసం మనం ఐఫోన్ 14ను ఎక్స్ఛేంజ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా చేస్తే ఈ స్మార్ట్‌ఫోన్‌ను రూ.



26,999కే మీ సొంతం చేసుకోవచ్చు. ఎక్స్ఛేంజ్ ఆఫర్ మినహాయింపుతో అయితే గరిష్ఠంగా 16 శాతం తగ్గింపుతో రూ.58,499కు ఫోన్ లభిస్తోంది. అంతేకాదండోయ్.. దీనిపై ఫ్లిప్‌కార్ట్ 'మినిట్స్' డెలివరీ సేవను కూడా అందిస్తోంది. ఎంపిక చేసిన ప్రదేశాల్లో కేవలం 14 నిమిషాల్లోనే ఈ ఫోన్‌ను డెలివరీ చేయనున్నట్లు వెల్లడిరచింది. అయితే ఇందుకోసం అదనపు ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఆఫర్ డిసెంబర్ 20 నుంచి 25 వరకు మాత్రమే అందుబాటులో ఉంది. నేటితో ఈ ఆఫర్ ముగియనుంది. ఐఫోన్ 15 గతేడాది (2023) సెప్టెంబర్‌లోలో విడుదల్కైన విషయం తెలిసిందే. బ్లాక్, బ్లూ, గ్రీన్, పింక్, ఎల్లో రంగుల్లో లభిస్తుందీ ఫోన్. ఐఓఎస్ 17 వర్షన్‌పై పని చేస్తున్న ఐ-ఫోన్ 15 ఫోన్.. ఆపిల్ ఏ16 బయోనిక్ చిప్ కలిగి ఉంటుంది. 6.1 అంగుళాల సూపర్ రెటీనా ఎక్స్‌డీఆర్ ఓలెడ్ స్క్రీన్, డైనమిక్ ఐలాండ్ వంటి ఫీచర్లు ఉంటాయి.

# అయ్యప్ప ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి





● ప్రత్యేకపూజలు నిర్వహించిన శాసనసభ్యులు కాలే యాదయ్య

**చేవెళ్ల, డిసెంబర్ 25(నినాదం న్యూస్):** అయ్యప్ప ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల నియ్నోజకవర్గం, షాబాద్ మండలం చందనవెల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహాపడి పూజను గురు స్వామి ఉమా శంకర్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి చల్లని ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని, అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లగూడలో ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

**చేవెళ్ల,డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** చేవెళ్ల మండల పరిధి గొల్లగూడ గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయ ప్రాంగణంలో ఇరుముడి నిర్వహించి పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణలతో మారుమోగింది. అయ్యప్ప మాలధారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేఎస్ శర్మ, దండు శేఖర్, ముకుందన్ గౌడ్, దోసాడ వెంకటేశం, నర్సింలు, పాండుగౌడ్, అంజయ్య గౌడ్, శంకరయ్య, మాజీ సర్పంచ్‌లు రామచంద్రయ్య, హన్మంత్ రెడ్డి, ఇంజమూరు విఠలయ్య, గుజిరయ్య, ఆలయ కమిటీ చైర్మన్ శంకరయ్య, వైస్ చైర్మన్ తూర్పు కృష్ణ, ఇంజమూరి నరేందర్ గౌడ్, మనోహర్ గౌడ్, మహిపాల్, రాజు, శ్రీనివాస్, హనుమంతు, నర్సింలు, శ్రీశైలం, భాస్కర్, రాజేందర్ గౌడ్, మహేష్ గౌడ్, రవీందర్, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.







# కార్పొరేటర్ జగన్ జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కే జగన్ జన్మదిన వేడుకల సందర్భంగా జగద్గిరిగుట్ట లోని కార్పొరేటర్ నివాసంలో నిర్వహించిన వేడుకలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కార్పొరేటర్ జగన్ కు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వార్డ్ మెంబర్ ఇందిరాగౌడ్ పుట్టినరోజు కూడా ఇదే రోజు కావడంతో కండువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాల సమిష్టి కృషితోనే కాలనీల సమగ్రాభివృద్ధి

● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 128 - చింతల్ డివిజన్ రంగా నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులు, సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలు, బస్తీలలో గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో మౌలిక వసతులను కల్పించామని, రానున్న రోజుల్లో కూడా కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు బండారు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి జన్ను లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ మండవ రాంప్రసాద్, ట్రెజరర్ సరోజ, జాయింట్ సెక్రెటరీ ఎం వి సత్యనారాయణ, కమిటీ మెంబర్స్ గుమ్మడి రామకృష్ణ, మహేష్, ఆనంద్, సురేందర్, నరసయ్య, ఎల్లప్ప, కేశవ, కరుణాకర్, పద్మజా రెడ్డి, శాంత కుమారి పాల్గొన్నారు.

# అజాత శత్రువు అటల్ బిహారీ వాజ్‌పేయ్

- బీజేపీ పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్
- జమ్మికుంటలో ఘనంగా వాజ్‌పేయ్ జయంతి వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్ 25 (నినాదం న్యూస్) :** భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ అజాత శత్రువు అని జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ అన్నారు. బుధవారం అటల్ బిహారీ శతజయంతి ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు మల్లేష్, స్థానిక బిజెపి నాయకులతో కలిసి గాంధీ చౌరస్తాలో వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జమ్మికుంట ప్రభుత్వ దవఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్ పాయ్ కర్మ యోగి,యుగ పురుషుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, నిరాడంబరుడు, అటల్ జీ అని కొనియాడారు. అతని శత జయంతి సందర్భంగా భారతదేశం యొక్క పురోగతి, ఐక్యత మరియు ప్రపంచ స్థాయిలో భారతదేశానికి తెచ్చిన గౌరవాన్ని, ఆయన చేసిన అసమానమైన సేవలను గుర్తు చేసారు. ఆయన నాయకత్వం, వివేకం, దేశాభివృద్ధి పట్ల తిరుగులేని నిబద్ధత మనకు అనునిత్యం స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని, ఈ ప్రత్యేక సందర్భంగా ఆయన అపురూపమైన వారసత్వం మరియు ఆయన మనందరిలో నింపిన విలువలు భావితరాలకు గుర్తుంటాయని, ఆయన ఆశయ సాధన కోసం బిజెపి కార్యకర్తలు ఆయన చూపిన విలువలతో కూడిన బాటలో ప్రయాణించాలని జీడి మల్లేష్ బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జీడిమల్లేష్, కంకణాల రామారెడ్డి, దొంతుల రాజకుమార్, కైలాస్కోటి గణేష్, ఇటికాల సరూప, మోతె స్వామి, తూడి రవిచంద్ర రెడ్డి,బచ్చు శివన్న, రాకేష్ ఠాగూర్,గండికోట సమ్మయ్య, బూరుగుపల్లి రాము, శనిగారపు రవి, రేవెల్లి శ్రీనివాస్, పొనగంటి రవి, ఊడుగుల మహేందర్,ఎ రామస్వామి, శ్రీవర్ధి ప్రవీణ్, కొండపర్తి ప్రవీణ్, కన్నబోయిన బద్రి, అప్పల రవీందర్, పోలు అన్నమయ్య, పత్తి జనార్ధన్ రెడ్డి, వేముల జగన్, చిట్టిమల్ల ఉపేందర్,దాసరి వెంకట నర్సయ్య, రావుల మహిపాల్, వీణవంక శివ, తాటి కంటి మల్లేశం, కల్లూరి సదానందం, నిమ్మల శంకర్, మంథని అశోక్, అయిత సంతోష్,మిల్కూరి రాజు, ఆకుల పోశయ్య,గాజుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత మాజీ ప్రధాని వాజ్‌పేయ్ శత జయంతి వేడుకలు

**చింతపల్లి, డిసెంబర్ 25 (నినాదం న్యూస్) :** భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతి వేడుకలను మండల బిజెపి అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ, పిల్లి వెంకన్న , మాసని సైదులు,పర్శురాములు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్ ,ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ యాదవ్, కుందేల చెన్నయ్య యాదవ్, బీజేవైఎం. మండల అధ్యక్షులు కుందేల శ్రీశైలం, బూత్ అధ్యక్షులు గజ్జె అభినవ్, పాలకూర్ల రాజు , గుండ్లపల్లి లక్ష్మణ్,జక్కుల రమేష్, బీసమోని లింగం ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బజరంగ్ దళ్ చేవెళ్ల మండల ప్రముఖ్‌గా అనిల్ కుమార్ నియామకం



**చేవెళ్ల,డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ రంగారెడ్డి, వికారాబాద్ ఉమ్మడి జిల్లాల సమావేశం (ప్రశిక్షణ వర్గ) నిర్వాహకులు బిక్షమయ్య, ప్రశాంత్, శ్రీలత, పాలమూరు విభాగ్ సంయోజక గూడెం రమేష్ ఆధ్వర్యంలో బుధవారం వికారాబాద్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యక్షులు జగదీశ్వర్, అధికార ప్రతినిధి రవి నూతల శశిధర్ హాజరయ్యారు. సేవ, సురక్ష, సంస్కార్ అనే నినాదంతో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ దేశం కోసం నిరంతరం పాటుపడుతుందన్నారు. దేశ ధర్మ రక్షణ కోసం యువత బజరంగ్ దళ్ లో చేరాలన్నారు. దేశ ధర్మ రక్షణ విషయాలపై బజరంగ్ దళ్ కార్యకర్తలు ముందుకు వెళ్లే విషయాలు ఉద్బోధించారు. అనంతరం వివిధ మండలాల బజరంగ్ దళ్ ప్రముఖులను నియమించారు. చేవెళ్ల మండల ప్రముఖ్ (అధ్యక్షుడు) గా దేవుని ఎర్రవల్లి గ్రామానికి చెందిన అనిల్ కుమార్, సహసంయోజక్ గణేష్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముల్కనూరులో వాజ్‌పేయ్ జయంతి వేడుకలు

**భీమదేవరపల్లి డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలను మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా అవార్డు పొందిన ఆయన జన్మదిన భారత ప్రభుత్వం సుపరిపాలన దినముగా ప్రకటించింది. ఆయనకు భారత అత్యున్నత పురస్కారం భారతరత్న కూడా కేంద్ర ప్రభుత్వం తరపున రాష్ట్రపతి ఆయన ఇంటికి వెళ్లి ప్రధానం చేశారు. ఈ వాజ్పేయి జన్మదినాన్ని పురస్కరించుకొని సుపరిపాలన దినోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య జిల్లా నాయకులు శ్రీరామోజు శ్రీనివాస్ దొంగల రానా శ్రీనివాస్ బొజ్జపురి



పృథ్వీరాజ్ బైరి సదానందం ఐతసాయి దీపక్ భాస్కర్ సతీష్ పాల్గొన్నారు.

# ఎర్రజెండా రాజ్య స్థాపననే అమరవీరులకు ఘన నివాళి

- ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గోనె కుమారస్వామి

**నర్సంపేట, డిసెంబరు 25 (నినాదం న్యూస్ ) :** కార్పొరేట్ శక్తులు పెట్టుబడుదారుల దోపిడిని నివారించి వారికి అండగా నిలిచే పాలక పార్టీలను తుద ముట్టించి శ్రామిక రాజ్య స్థాపనకు కృషి చేయడమే అమరవీరుల త్యాగాలకు ఇచ్చే ఘనమైన నివాళి అని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి అన్నారు. అమరజీవులు కామ్రేడ్ సిరిబొమ్మల లక్ష్మీనారాయణ కత్తి సాంబయ్యల 35వ వర్ధంతి సందర్భంగా నర్సంపేట డివిజన్ దుగ్గొండి మండలంలోని రేబల్లె గ్రామంలో వారి స్థూపాల వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గ్రామంలో ఎర్రజెండాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మండ రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పెద్దారపు రమేష్ గోనె కుమార స్వామిలు మాట్లాడుతూ శ్రమ దోపిడికి వ్యతిరేకంగా సంపద సమాజంలో ప్రతి ఒక్కరికి సమానంగా దక్కాలని లింగ మత కుల ప్రాంత భేదం పోవాలన్నారు. అందుకు సమ సమాజం రావాలని దానికి మార్క్సిజమే ఏకైక మార్గమని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలు ఎర్ర జెండా పట్టుకుని ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడుతుంటే దోపిడీ పాలకులు రాజ్యాంగ యంత్రాంగాన్ని తమ గుప్పిట్లో పెట్టుకుని పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు సామ్రాజ్యవాదులకు అంట కడుతూ దోపిడిని విస్తృత పరుస్తున్నారని విమర్శించారు. అందుకు వ్యతిరేకంగా పోరాడే కమ్యూనిస్టులు వామపక్ష సామాజిక శక్తులపై నియంతృత్వాన్ని నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ప్రజాస్వామ్యాన్ని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల మధ్యన చిచ్చుపెట్టేందుకు వ్యక్తిగత సాంప్రదాయాలను ఇష్ట ఇష్టాలను రెచ్చగొట్టి మతం రంగు పులిమి ఐక్యతను దెబ్బతీస్తున్నారని ఆందోళన చేశారు. అమరజీవులు కామ్రేడ్ సిరిబొమ్మల లక్ష్మీనారాయణ కత్తి సాంబయ్యలు అసెంబ్లీ టైగర్ పీడితుల ప్రజల గొంతుక కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అడుగుజాడల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పార్టీ కట్టుబాట్లకు నిలిచి నీతికి నిజాయితీకి విలువలకు కట్టుబడి పనిచేసి అసాంఘిక మూకల తూటాలకు బలై కామ్రేడ్ ఓంకార్ ని కాపాడి చరిత్రలో ఎంతో త్యాగాన్ని చేసిన గొప్ప మహనీయులుగా నిలిచారని కొనియాడారు. అలాంటి వారి ఆదర్శాలను త్యాగాలను తునికి పుచ్చుకొని మతోన్మాద కార్పొరేట్ పెట్టుబడుదారి బూర్జువా భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా వర్గ సామాజిక పోరాటాలను మరింత ఉధృతంగా కొనసాగించి ఎర్రజెండా రాజ్య స్థాపనకు కృషి చేయాలని అదే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు నాగెల్లి కొమురయ్య జిల్లా నాయకులు ఎల్లబోయిన రాజు దామ సాంబయ్య పేరబోయిన ఐలోని చేరాలు డాక్టర్ ఘటిక కోటేశ్వర్ కోడం ఐలోని మేర్గు సుధాకర్ ఘటిక మొగిలి సాయిలు సిరిబొమ్మలు సుధాకర్ సంధ్య గీసపాక కొమురయ్య గటిక ప్రభాకర్ లాసాని బాబురావు చిరంజీవి పాల్గొన్నారు.

# బురద నీటిలో నిలబడి నిరసన

- డ్రైనేజీ నిర్మించాలంటూ వార్డు ప్రజల అభ్యర్థన



**కోదాడ/రూరల్, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు ఒకటో వార్డులో డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారి రోడ్డు పైకి నీరు వస్తుందని స్థానికులు బుధవారం బురద నీళ్లలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. వీధి మొత్తం నిత్యం వరద నీటితో నిండి ఉండడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు డ్రైనేజీని నిర్మించి సమస్యను పరిష్కరించాలని వార్డువాసులు కోరుతున్నారు.

## పాస్టర్‌లను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**భీమదేవరపల్లి డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని బేతేలు ప్రార్థన మందిరం లో పాస్టర్ సుదర్శన్ దంపతులను, ముల్కనూర్ కు చెందిన యోనా పాస్టర్ లను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ ఆధ్వర్యంలో సన్మానించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎన్ని మతాలు ఉన్నా ప్రభుత్వాలు ఏ ఒక్క మతానికి ప్రాధాన్యత కల్పించదు. దేశంలోని అన్ని మతాల మధ్య మతసామరస్యం ఉండేలా ప్రభుత్వాలు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు చిట్కూరి అనిల్, అరవింద్ గౌడ్, కుర్ర శ్రీకాంత్, మహమ్మద్ కైసర్, నిఖిల్, ప్రశాంత్, నితిన్, తరుణ్, కిషన్, కుమార్, జగన్, అంజి, జైపాల్, చందు, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన అంజన్ గౌడ్



**చేవెళ్ల డిసెంబర్ 25(నినాదం న్యూస్ ):** మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కెప్టెన్ అంజన్ గౌడ్ బుధవారం నగరంలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తిరుపతి ప్రసాదం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అలుపెరుగని పోరాటం చేయాలని సబితారెడ్డి సూచించినట్లు అంజన్‌గౌడ్ తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**చేవెళ్ల డిసెంబర్ 25( నినాదం న్యూస్):** చేవెళ్ల మండలం ఆలూర్ గ్రామంలోని క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ భూపాల్ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఆర్ఎంపీ వైద్యుడు వినోద్‌కుమార్ ఆర్థిక సౌజన్యంతో వృద్ధులు, మహిళలకు దుప్పట్లు, చీరెలు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు హనోక్, తిమోతి, సంఘం సభ్యులు కొండా మల్లేష్, నర్సింగ్ రావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీస్తున్న రహదారి..

- **ప్రమాదకరంగా... కోదాడ-అనంతగిరి రహదారి**
- **గడిచిన వారంలోనే వరుస రోడ్డు ప్రమాదాలు**
- **ఇద్దరికీ తీవ్ర గాయాలు, మరొకరు మృత్యువాత**
- **గతంలోనే హెచ్చరించిన నినాదం పత్రిక**
- **ప్రమాదాల తీవ్రత పెరిగాక అధికారుల దిద్దుబాటు చర్యలు**







**కోదాడ,జూలై 2(నినాదం న్యూస్):** కోదాడకు కూత వేటు దూరంలో ఉన్న కోదాడ నుండి అనంతగిరి కి వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. ఈ రహదారి గుండా ఇంజనీరింగ్ కళాశాల తో పాటు అనంతగిరి మండల కేంద్రం ఖమ్మం జిల్లా ప్రాంతానికి ఎక్కువ సంఖ్యలో ప్రయాణిస్తూ ఉంటారు. ప్రస్తుతం ఈ రహదారి గుండా నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణాలు కొనసాగిస్తున్నాయి. అనేక మంది ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగపడుతున్న ఈ రహదారి ప్రమాద గంటికలను మోగిస్తుందని వాహనదారులు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయమై గతంలో అనేకమార్లు నినాదం పత్రిక రహదారి పరిస్థితిపై విశ్లేషణాత్మక కథనాలను అందించింది. అయినప్పటికీ అధికారులు చేస్తాం చూస్తాం అనే ధోరణిలో వ్యవహరించారు.దీంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. గడిచిన ఒక్క వారంలోనే వేరువేరుగా జరిగిన ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగ మరొక మహిళ మృతి చెందింది. గడిచి నెలలో కోదాడ పట్టణానికి చెందిన ఓ కానిస్టేబుల్ కు సైతం తీవ్ర గాయాలైన సంగతి తెలిసిందే.... గడిచిన వారంలో అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన గాదె మహేష్, శీలం రామారావు ప్రమాదాలకు గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్సకు వేల రూపాయల ఖర్చు అప్పు తీసుకొచ్చి పెట్టాల్సిన పరిస్థితి. అంతేకాకుండా గడిచిన రెండు రోజుల క్రితం విజయవాడకు చెందిన రెడ్డి బోయిన మల్లయ్య, సరోజిని దంపతులు సరోజినీ తల్లి గారి స్వగ్రామమైన ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామానికి ఆటో మాట్లాడుకుని వెళుతున్న క్రమంలో అనంతగిరి మండలం ఖనాపురం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ డీ కొట్టడంతో ఆటోలోని సరోజినీ (38) అక్కడికక్కడే మృతి చెందింది. ఆటో డ్రైవర్ కోట వీరబాబు కు తలకు తీవ్ర గాయాలు అయినాయి. ఇలా కేవలం గడిచిన నెలక్రితం సంఘటనలు మాత్రమే. కొన్ని నెలలుగా అనేక ప్రమాదాలు చోటు చేసుకోవడంతో పాటు, పలువురు ప్రాణాలను కోల్పోయారు.

**ప్రమాదకరంగా అలుగులు..**

కోదాడ పెద్ద చెరువు, షణ్ముఖ ఐటిఐ కళాశాల వద్ద ఉన్న మరో చెరువు అలుగులకుకల్వర్టు నిర్మాణం జరగకపోవడంతో అలుగు వద్ద వాహనాలు అదుపు తప్పితే మాత్రం తమ ప్రాణాలను కోల్పోవాల్సి వస్తుంది. అలుగు కింది ప్రాంతంలో పెద్దపెద్ద బండరాల్లో ఉండడంతో ఈ ప్రాంతం వద్ద ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది. అనంతగిరి మండల వ్యాప్తంగా ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజలు, కళాశాల విద్యార్థులు ప్రయాణికులు ఈ రహదారి విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వరద తాకిడికి కోతకు గురైన రోడ్డు వద్ద మరమ్మతులు చేపట్టి, కల్వర్టు నిర్మాణం జరపాలని కోరుకుంటున్నారు. నిత్యం అధికారులు ఈ రహదారి గుండా ప్రయాణిస్తున్నప్పటికీ, వారికి ప్రమాద తీవ్రత కనిపించడం లేదని ప్రయాణికుల ప్రశ్నిస్తున్నారు.

**కనిపించని సూచిక బోర్డులు..**

ఈ రహదారిపై అనేక మూలమలుపులు ఉన్నాయి. ప్రధానంగా నూతనంగా నిర్మించిన లింగమంతుల స్వామి దేవాలయం పరిధి వద్ద, ఖానాపురం గ్రామ శివారులో మరొక మూలమలుపు, ఇదే గ్రామంలోని రైస్ మిల్లు దాటాక మరొక మూలములపు, ఇంజనీరింగ్ కళాశాల వద్ద మరో మూలమలుపు లు ఉన్నాయి కానీ ఎక్కడ కూడా సూచిక బోర్డులు మాత్రం కనిపించవు. విపరీతమైన వేగంతో వాహనాలు నడుపుతూ మూలమలుపుల వద్ద కంట్రోల్ చేయలేక పక్కన పంట పొలాల్లోకి వాహనాలు దూసుకు వెళ్లిన సంఘటనలు అనేకం... ఇలా అనేక ప్రమాదాలకు కారణమవుతున్న రహదారిపై గతంలోనే నినాదం పత్రిక అనేక వార్తా కథనాలను ప్రచురించింది. సదరు అధికారులు స్పందించినప్పటికీ కార్యరూపం మాత్రం దాల్చలేదు. ఎట్టకేలకు వరుస రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకునే నేపథ్యంలో అధికారులలో కదలిక వచ్చింది. రోడ్డుకు ఇరువైపులా ప్రొక్లైన్ తో తొలగిస్తూ మార్జిన్ కనిపించేలా చర్యలు తీసుకుంటున్నారు. కానీ ఇవి తాత్కాలిక చర్యలు మాత్రమేనని పూర్తిస్థాయిలో సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, ప్రధానంగా ఉదయం సాయంత్రం సమయంలో కళాశాల విద్యార్థుల వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని, అలుగుల వద్ద కల్వర్టుల నిర్మాణం జరపాలని ప్రజల కోరుతున్నారు. చూడాలే మరి ప్రభుత్వం, అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకుంటారో, లేక ఎప్పటిలాగానే పట్టించుకోకుండా వదిలేస్తారో...!

# మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**భీమదేవరపల్లి డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో బుధవారం మండల వ్యాప్తంగా చర్చిలలో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగను, మండల వ్యాప్తంగా క్రైస్తవ సహోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉదయం నుండి ప్రార్థనలు చేసుకుంటూ, పాటలు పాడుతూ అన్ని చర్చలలో క్రిస్మస్ వేడుకలు చేసుకున్నారు,చిన్నపిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకర్షించాయి. ముల్కనూర్ లోని బేతేలు ప్రార్థన మందిరం,



ముత్తారం, ధర్మారం, గట్ల నర్సింగాపూర్, గాంధీనగర్,కొత్తపల్లి, కొప్పూర్ ,ముస్తఫా పూర్



గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

# సూడాన్ దేశంలో హడలెత్తిస్తున్న కరువు



సూడాన్ ఇటీవలి చరిత్రలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆకలి సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది. సుదీర్ఘమైన కరువుతో అల్లాడుతుంది. మానవతా సహాయం లేకుంటే వందల, వేల మంది ఆకలితో మరణించవచ్చు. ముగ్గురు పిల్లలలో ఒకారు తీవ్రమైన పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారు. "కరువు మానవ బాధ యొక్క అత్యంత తీవ్రమైన వ్యక్తీకరణ. ఇది మనుగడకు అవసరమైన వ్యవస్థలు, వనరుల వినాశకరమైన పతనాన్ని సూచిస్తుంది" అని ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ (ఐపిసి) తాజా నివేదిక పేర్కొంది. ఐపిసి కరువు సమీక్షా కమిటీ తాజా నివేదిక సూడాన్‌లో కనీసం ఐదు ప్రదేశాలలో కరువు పరిస్థి తులు ఉన్నాయని సూచిస్తున్నాయి. వీటిలో ఉత్తర డార్ఫూర్ లోని స్థాన భ్రంశం శిబిరాలు, దక్షిణ కోర్డోఫాన్ లోని పశ్చిమ నుబా పర్వతాలు ఉన్నా యి. రాబోయే నెలల్లో మరో ఐదు ప్రాంతాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని గుర్తించారు. ఇది కేవలం ఆహారం లేకపోవడం మాత్రమే కాదు, ఆరోగ్యం, జీవనోపాధి, సామాజిక నిర్మాణాలను తీవ్రంగా విచ్ఛిన్నం చేస్తుంది. మొత్తం సమాజాలను నిరాశా నిస్పృహలో ఉంచుతుంది. భద్రతా పరిస్థితులు అనుమతించిన ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం వ్యవసాయానికి మద్దతు ఇచ్చినప్పటికీ, కొనసాగుతున్న సంఘర్షణ వ్యవసాయ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగించింది. రైతులు పొలాలను విడిచిపెట్టాల్సి వచ్చిందని, పంటలను కొల్లగొట్టారని లేదా నాశనం చేశారని నివేదిక తెలిపింది. నిర్వాసిత కుటుంబాలు, ముఖ్యంగా జనావాసాలు, ప్రభుత్వ భవనాలలో ఉన్నవారు పంట యొక్క ప్రయోజనాలకు దూరంగా ఉన్నారు.

**క్షీణిస్తున్న ఆహార భద్రత:**

ఐపిసి ఫేజ్ 4 (ఎమర్జెన్సీ)లో 81 లక్షల మంది, ఫేజ్ 5 (విపత్తు)లో 6,38, 000 మంది ఉన్నారు. ఫేజ్ 3 (సంక్షోభం) లో 1.59 కోట్లకు పెరిగింది. ఐపిసి ఫేజ్ 3 క్లిష్టమైన ఆహార అంతరాలు లేదా సంక్షోభ వ్యూహాలపై ఆధారపడటం ద్వారా గుర్తించబడుతుంది. ఫేజ్ 4 తీవ్రమైన పోషకాహార లోపం లేదా అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనే స్థితిని కలిగి ఉంటుంది. ఫేజ్ 5 ఆకలి, మరణంతో పాటు తీవ్రమైన పోషకాహార లోపంతో కరువును సూచిస్తుంది. ఐపీసీ ప్రకారం దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఆహారం, పౌష్టికాహారం అందుబాటులో క్షీణిస్తుండటంతో సూడాన్ లో ఆహార భద్రత పరిస్థితి వేగంగా క్షీణించడంపై సెక్రటరీ జనరల్ ఆందోళన వ్యక్తం చేశారు.

**దీనికి కారణం:**

సూడాన్ దేశంలో ప్రస్తుత పరిస్థితికి కారణం అధికారం, పలుకుబడి కోసం ఇద్దరి వ్యక్తుల మధ్య ఆధిపత్య పోరు. వీరిలో ఒకరు సుడానీస్ మిలటరీ అధిపతి జనరల్ అబ్దెల్ ఫత్తా బుర్హాన్ కాగా మరొకరు ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ కు అధిపతిగా ఉన్న మహ్మద్ హమ్దాన్ దగాల. ఈ ఆధిపత్య పోరు ఏప్రిల్ 2023లో పెద్ద ఎత్తున సంఘర్షణగా మారి సూడాన్ పౌరులు తీవ్ర కరువు కోరల్లో చిక్కడానికి కారణమయింది. క్రూరమైన సంఘర్షణ కోట్ల మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి పారిపోయేలా చేసింది. జూన్ 2024 నాటికి స్థానభ్రంశం చెందిన వారి సంఖ్య దాదాపు 1.2 కోట్లకు చేరుకుంది. ఈ సంఘర్షణ ఈ పరిస్థితులను మరింత తీవ్రతరం చేసింది. దాదాపు వీరి సంఖ్య సూడాన్ జనాభాలో (2.50 కోట్ల ) సగానికి పైగా అవసరంలో ఉన్నారు. ఈ సంఘర్షణలో కనీసం 15,500 మంది మరణించారని అంత ర్జాతీయ నివేదికలు తెలుపుతున్నాయి. గత ఇరవై నెలల నుండి జరుగు తున్న విధ్వంసకర సంఘర్షణ, పెరుగుతున్న ప్రజల స్థానభ్రంశం, నిధులలో అంతరాయంతో పాటు మానవతా సహాయం అందుబాటుపై వీరి తీవ్రమైన ఆంక్షలు మూలంగా సూడాన్‌లోని పంట ఉత్పత్తి ప్రాంతాలైన డార్ఫర్, కోర్డో ఫాన్, ఖార్టూమ్, అల్జజీరా ప్రాంతాలలో అత్యంత ఘోరమైన కరువు తాండ విస్తుంది. వ్యాపార మార్కెట్లు, మానవతా సహాయ గిడ్డంగులను దోపిడీ చేయడం ఆహార కొరతకు మరింత దోహదం చేసింది. సంఘర్షణ మూలం గా సూడాన్లో ఆకలితో అలమటిస్తున్న వారి సంఖ్య రికార్డు స్థాయిలో పెరిగింది. ఊహా తీతమైన నిష్పత్తిలో ఆకలి సంక్షోభం ఉంది. సూడాన్ తీవ్ర స్థాయిలో ఆహార అభద్రతను ఎదుర్కొంటోంది. ప్రతిరోజూ లక్షలాది ప్రజలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు పడు తున్నారు. కోట్లాది ప్రజలకు తగినంత ఆహారం అందుబాటులో లేదు. వ్యవ సాయోత్పత్తిపై ప్రభావం చూపుతోంది. వేలాది మంది రైతులు మరణి స్తున్నారు. ఆహార వ్యవస్థలు దిగజారాయి.ఆహార మార్కెట్లు ఖాళీగా ఉంటు న్నాయి. అధిక ఆహార ధరలు, తక్కువ కొనుగోలు శక్తి మానవతా అవసరా లను పెంచుతున్నాయి. పంటలు పండించగల ప్రజల సామర్థ్యాన్ని తీవ్రం గా దెబ్బతీసింది. ఇంధన ధర పెరుగుతోంది. దక్షిణ సూడాన్‌లో అవస రాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజల ఆదాయాలపై ప్రభావం చూపింది. సుడాన్ "బ్రెడ్‌బాస్కెట్", అల్ జాజిరా రాష్ట్రానికి సంఘర్షణ విస్తరించడం వలన ఐదు లక్షల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు.

**సంక్షోభంలో సూడాన్ అగ్రస్థానం:**

ప్రతి సంవత్సరం ప్రపంచ మానవతా సంక్షోభాల అవకాశాల్ని విశ్లేషించే అంతర్జాతీయ రెస్క్యూ కమిటీ " "ఎమర్జెన్సీ వాచ్ లిస్టు"లో సూడాన్ మొద టి స్థానంలో ఉంది. సూడాన్లో పెరుగుతున్న సంఘర్షణ, సామూహిక స్థానభ్రంశం, ఆర్థిక సంక్షోభం, ఆరోగ్య సంరక్షణ సేవల పతనం కారణం గా సూడాన్ అగ్రస్థానంలో నిలవడానికి కారణాలుగా ఉన్నాయి.

**ప్రస్తుత పరిస్థితి:**

ఈ సంఘర్షణసూడాన్ జనాభాలో దాదాపు పావు వంతు అంటే సుమారు 1.2 కోట్లకు పైగా ప్రజలను వారి ఇళ్ల నుండి తరిమివేసింది. సూడాన్ సంఘర్ష ణకు ముందే దీర్ఘకాలిక రాజకీయ అస్థిరత, ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా 1.58 కోట్ల మందికి మానవతా సహాయం అవసరమైంది. విపరీతమైన వాతా వరణ షాక్‌లు, సామాజిక, రాజకీయ అశాంతి, పేదరికం, ఆకలి, పెరుగు తున్న ఆహార ధరల కారణంగా సుడాన్ ఇప్పటికే మానవతా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రస్తుతం ఇది ఆహార అభద్రతను మరింత తీవ్రతరం చేసింది. అంతర్జాతీయ మానవతా చట్టాలను కూడా దేశ నలుమూలల విస్మరిస్తూ జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భీకర పోరు కొనసాగి స్తున్నారు. పౌరులు అధిక సంఖ్యలో మరణించారు. అనేక మంది గాయప డ్డారు. లైంగిక హింస విపరీతంగా ఉంది. ఆరోగ్య సంరక్షణ, విద్యా సౌక ర్యాలతో సహా అవసరమైన మౌలిక సదుపాయాలు శిథిలావస్థలో ఉన్నాయి. పరిశు భ్రమైన నీరు, పారిశుధ్యం సహా అత్యవసర సేవలు నిలిచిపోయిన నేపథ్యంలో కలరా వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి.

**ఆందోళన వ్యక్తం చేసిన యుఎన్:**

శరవేగంగా దిగజారుతున్న పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ " యుయన్ దాని భాగస్వాములు ఆహార సహాయం, ఇతర అవసరమైన మద్దతు కార్యక్ర మాలను పెంచుతున్నారని" పేర్కొన్నారు. "కొనసాగుతున్న పోరాటం, సహాయక సామాగ్రి, సిబ్బంది కదలికలపై ఆంక్షలు కొనసాగుతుండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని" ఆయన ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. "మానవతా సహాయం, సిబ్బంది అవసరమైన చోటకు చేరుకోవడానికి వేగవంతమైన, సురక్షితమైన, ఆటంకం లేని స్థిరమైన ప్రాప్యతను సులభతరం చేయాలని సెక్రటరీ జనరల్ పార్టీలకు తన పిలుపును పునరుద్ఘాటించారు"

**తక్షణమే యుద్ధ విరమణ అవసరం:**

2025లో సూడాన్ సంక్షోభం, పొరుగు దేశాలపై దాని ప్రభావం మరింత పెరగకుండా నిరోధించడానికి, ప్రాణాలను కాపాడటానికి శత్రుత్వాన్ని తక్షణమే నిలిపివేయాల్సిన అవసరాన్ని గుటెరస్ నొక్కి చెప్పారు. శాశ్వత కాల్పుల విరమణ ద్వారా వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి పార్టీలను దగ్గర చేయడానికి, మానవతా చర్యలకు నిధులను పెంచడానికి తక్షణ అంతర్జాతీయ మద్దతు, సహకారాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు. తక్షణమే యుద్ధ విరమణ చేస్తేనే సంక్షోభం తీవ్రతరం కాకుండా నిరోధిం చవచ్చని ఐపీసీ నివేదిక స్పష్టం చేసింది. ముఖ్యంగా సంఘర్షణ ప్రాంతాలలో సురక్షితమైన, అంతరాయం లేని స్థిరమైన మానవతా ప్రాప్యతను పునరుద్ధరించాలని, బహుళ రంగాల మానవతా సహాయాన్ని గణనీయంగా పెంచాలని పిలుపునిచ్చింది. అలాగే, తీవ్రమైన పోషకాహార లోపానికి చికిత్సను పెంచాలని, బలహీనమైన కుటుంబాలు తమను తాము నిలబెట్టుకోవడంలో సహాయపడటానికి ముఖ్యమైన వ్యవసాయ సహాయాన్ని అందించాలని, అలాగే ప్రతిస్పందన ప్రయత్నాలను మెరుగుపరచడానికి విశ్లేషించని ప్రాంతాల్లో ఆహార భద్రత, పోషకాహార సర్వేలను నిర్వహించాలని పిలుపునిచ్చింది.



**జనక మోహన రావు దుంగ, ఫోన్: 8247045230**

# కుష్టు వ్యాధిగ్రస్తులకు దేవుడు బాబా ఆమ్టే

ఉన్నత కుటుంబంలో జన్మించి భోగభాగ్యాలను వదిలి అణ గారిన వర్గాల మేలు కొరకై జీవితాంతం కృషిసల్పిన మహోన్నత వ్యక్తి బాబా ఆమ్టే. సంఘ సేవకుడిగా ప్రసిద్ధి గాంచిన బాబా ఆమ్టే ముఖ్యంగా కుష్టు రోగుల పాలిట దేవుడిగా భావించ బడ్డారు. అమ్టే భారతీయ సామాజిక కార్యకర్త, లక్ష్య సిద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి. సామాజిక సేవే పరమావధిగా ఎంచి, జీవితాన్ని అందుకు దారవోసిన ధన్య జీవి ఆయన. కుష్టురోగుల సేవలకై చంద్రా పూర్ జిల్లాలో ఆనంద్‌వన్ ఆశ్రమాన్ని స్థాపించి అయన కూడా వారితోపాటే అక్కడే జీవితాన్ని గడిపి 2008, ఫిబ్రవరి 9న తన ఆశ్రమంలోనే మృతి చెందిన త్యాగశీలి. అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందిన మహనీయుడు. డిసెంబర్ 26, 1914లో మహా రాష్ట్రలోని వార్ధా జిల్లా హింగన్ ఘాట్‌లో ఒక ఉన్నత దేశస్థ బ్రాహ్మణ జాగిర్దార్ కుటుంబం లో జన్మించాడు మురళీధర్ దేవదాస్ ఆమ్టే. బాబా అనేది తల్లిదండ్రులు పెట్టిన ముద్దు పేరు. న్యాయ శాస్త్రంలో శిక్షణ పొందిన తరువాత వార్ధాలో న్యాయ అభ్యాసం ప్రారంభిం చాడు. అదే సమయంలో భారత జాతీయోద్యమ పోరాటం జరుగుతుండేది. క్విట్ ఇండియా ఉద్యమ సమయం లో అరెస్ట్ కాబడిన జాతీయ నేతల తరఫున కోర్టులలో వాదించేవాడు. క్రమక్రమంగా మహాత్మా గాంధీ వైపు ఆకర్షితు డైనాడు. గాంధీజీతో పాటు కొంత కాలం సేవాగ్రం ఆశ్రమం లో గడిపినాడు. ఆ తరువాత జీవితాంతం వరకు గాంధీజీ సిద్ధాంతాలకే కట్టుబడినాడు. వేషధారణలో కూడా గాంధీజీ వలె ఖద్దరు దుస్తులనే వాడే వాడు. గాంధీజీ వలె జీవితాంతం అణగారిన వర్గాల కృషికై పాటు పడ్డాడు. బాబా ఆమ్టే స్థాపించిన మూడు ఆశ్రమాల్లో ఆనంద్‌వన్ మొదటిది. కుష్టురోగుల సంక్షేమానికి మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లాలో ఈ ఆశ్రమాన్ని 1951లో స్థాపిం చాడు. ఆనంద్‌వన్ వరోరాకు దగ్గరలోని అటవీ ప్రాంతంలో 50 ఎకరాల విస్తీర్ణంలో దీన్ని ప్రారంభిం చాడు. అది క్రమ క్రమంగా పెద్దదై నేడు 500 ఎకరాలకు విస్తరించింది. ఆ రోజులలో కుష్టురోగులకు సమాజం నుంచి వెలివేసేవారు. అలాంటి వారి కొరకు ఆశ్రమాన్ని స్థాపించి కుష్టు రోగులను చేరదీసి వారితో పాటు అతడు కూడా అక్కడే వారి సంక్షేమం చూస్తూ గడపటం గొప్ప విషయం. కుష్టువ్యాధి ఒక అంటు రోగమని, కుష్టు రోగులను తాకినా ఆ వ్యాధి వస్తుందనే ప్రచారంలో ఉన్న సమయంలో బాబాఆమ్టే ఆ వదంతులను త్రిప్పి కొట్టడానికి స్వయంగా ఒక కుష్టురోగి నుంచి బాసిల్లి క్రిములను తన శరీరంలో ఇంజెక్షన్ ద్వారా ఎక్కించు కున్నాడు. కుష్టు రోగులకై బాబాఆమ్టే తదనంతరం సోమనాథ్, అశోకవన్ ఆశ్రమాలను కూడా స్థాపించాడు. సమాజసేవ విషయంలో ఆనంద్‌వన్ ఆశ్రమం ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచింది. ఆనంద్‌వన్ కై బాబా ఆమ్తేకు 1983లో డేమియన్ డట్టన్ లెప్రసీ సంస్థనుంచి డేమియన్ డట్టన్ అవార్డు కూడా లభించింది. ప్రస్తుతం ఆనంద్‌వన్ రెండు ఆసుపత్రులను, ఒక విశ్వ విద్యాలయాన్ని, ఒక అంధుల కొరకు పాఠశాలను, ఒక అనాథ శరణాలయాన్ని కలిగిఉంది. ఈ ఆశ్రమంలో 5000కు పైగా నివసిస్తున్నారు. బాబా ఆమ్టే, గాంధీజీ సిద్ధాంతాలు బాబా ఆమ్టే గాంధీజీ సిద్ధాంతాలను నమ్మిన వ్యక్తి పూర్తిగా ఆచరించిన మహనీయుడు. గాంధీజీతో పరిచయమైన తరువాత అతనితో పాటు కొద్ది రోజులు సేవాగ్రామ్ ఆశ్రమంలో గడిపి గాంధీజీ శిష్యుడిగా మారి, ఆయన సిద్ధాంతాలను పూర్తిగా వంట పట్టించు కున్నాడు. కుష్టురోగులకు భయపడక వారి సంక్షేమానికి అయన చేస్తున్న కృషికి బాబాఆమ్టేకు గాంధీజీ "అభయసాధక్" అనే బిరుదు ఇచ్చాడు. ఆ తరువాత బాబా ఆమ్టే సిద్ధాంతాలపై కూడా గాంధీజీ ప్రభావం చాలా పడింది. శేషజీవితం అణగారిన వర్గాల కొరకే గడపడమే కాకుండా, వస్త్రధారణలో ఖద్దరు బట్టలనే ధరించడం ఇత్యాది విషయా లలో ఆ ఇద్దరిలో సామ్య ముంది. అంతేకాదు ఆశ్రమాల్లో గడుపుతూ పూర్తి శాకాహార భోజనం చేస్తూ జీవనం గడిపినాడు. గాంధీజీ వలెనే స్వయంసమృద్ధి గ్రామాలు ఉండాలని ఆకాంక్షించాడు. గాంధీజీ బ్రిటీష్ వారిపై అహింసా పోరాటం జరిపినట్లే బాబా ఆమ్టే కూడా నర్మదా బచావో ఉద్యమంలో కూడా ప్రభుత్వ నిర్ణయానికి విరుద్ధంగా అహింసాయుత పోరాటం కొనసాగించాడు. తుదిశ్వాస వదిలే వరకు తాను నమ్మిన సిద్ధాంతాలకే పాటు పడి, తన ఆశయమే లక్ష్యంగా కృషిసల్పి, 2008, ఫిబ్రవరి 9న తన ఆశ్రమం ఆనంద్‌వన్‌లో బాబా ఆమ్టే 94 సంవత్సరాల వయస్సులో కన్నుమూశాడు. అనేక దశాబ్దాల పాటు దీనజన ప్రజల కోసం కృషిసల్పిన బాబా ఆమ్టేకు అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు ఎన్నో లభించాయి. అవార్డులతో పాటు లభించిన నగదును సాంఘిక కార్యకలాపాల కోసమే



వినియోగించాడు. 1971లో భారత ప్రభుత్వపు పద్మశ్రీ అవార్డు, 1974లో మహారాష్ట్ర ప్రభుత్వపు దళిత్ మిత్రా అవార్డు ,1978 లో రాష్ట్రీయ భూషణ్ అవార్డు, 1979 లో జమన్‌లాల్ బజాజ్ అవార్డు, 1983లో అమెరికాకు చెందిన డామియెన్ డట్టన్ అవార్డు (కుష్టువ్యాధి పీడితుల కోసం కృషిసల్పిన వారికిచ్చే ప్రపంచంలో అత్యున్నత అవార్డు), 1985లో రామన్ మెగ్సేసే అవార్డు, 1985లో మధ్య ప్రదేశ్ ప్రభుత్వపు ఇందిరా గాంధీ స్మారక అవార్డు ,1986లో భారత ప్రభుత్వపు పద్మ విభూషణ్ అవార్డు, 1986 లో రాజారాంమోహన్ రాయ్ అవార్డు, 1988లో ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల అవార్డు,1988లో జి.డి.బిర్లా అంతర్జాతీయ అవార్డు, 1988లో ఫిక్కి అవార్డు, 1989లో అంతర్జాతీయ జిరాఫీ అవార్డు, 1990లో టెంపుల్టన్ అవార్డు, 1991లో రైట్ లివ్లీ హుడ్ అవార్డ్ (ఈ అవార్డు ప్రత్యమ్నాయ నోబెల్ బహుమతిగా పేరుపొందింది), 1991లో ఆదివాసీ సేవక్ అవార్డు, 1992లో మహారాష్ట్ర ప్రభుతపు అంబేద్కర్ దళిత్ మిత్ర అవార్డు, 1997లో మహాత్మా గాంధీ చారిటేబుల్ ట్రస్ట్ అవార్డు, 1999లో గాంధీ శాంతి బహుమతి, 1999లో అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డు, 2008లో భారత్‌వాసా అవార్డు లభించాయి.

# "సునామీ" లపై అవగాహన అవసరం

సరిగ్గా 20 ఏళ్ల కిందట భయంకరమైన అలలు లక్షల మందిని పొట్టన పెట్టుకున్నాయి. 2004 డిసెంబరు 26న ఇండొనేసియాలోని సుమత్రా తీరంలో ఒక్కసారిగా భారీ కుదుపు. 9.3 తీవ్రతతో హిందూ మహా సముద్ర గర్భంలో వచ్చిన భూకంపం ప్రళయాన్ని తలపించింది. దాని ఉధ్ధృతితో ఒక్కసారిగా విరుచుకు పడిన సునామీ పెను విషాదాన్ని మిగిల్చింది. ఆ భూకంపం ధాటికి 23 వేల 'హిరోషిమా' తరహా అణుబాంబులు పేలినంత శక్తి విడుదలైనట్లు శాస్త్రవేత్తలు గుర్తించారంటే అది ఎంత తీవ్రమైనదో అర్థం చేసుకోవచ్చు. భూకంప కేంద్రం నుంచి సముద్రంలో మొదలైన రాకాసి అలలు సునామీలా దూసుకొచ్చి... భారత్ సహా 14 దేశాల్లో భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. సునామీలు అరుదుగా సంభవిస్తాయి. వస్తే మాత్రం మానవాళికి అమితంగా నష్టం చేకూరుస్తాయి. క్షణాల్లో ప్రాణాలను కలర్ లిస్తాయి. ఊరూవాడ మొత్తాన్ని ఏకం చేస్తాయి. భారీగా ప్రాణనష్టం, ఆస్తినష్టానికి కారణ భూతాలు అవుతాయి. క్రీ.పూ. 426 ఆరంభంలో గ్రీకు చరిత్ర కారుడు తుసైదిదేస్ తన పుస్తకం పెలిపొంనేసియన్ యుద్ధ చరిత్రలో సునామి కలుగచేసే కారణముల గురించి చర్చించి, అవి భూకంపం వల్లే సంభవిస్తాయని చెప్పాడు. ప్రపంచ వ్యాప్తంగా వందేళ్లలో 58 సునామీలు సంభవించాయి. రెండున్నర లక్షల మంది మృత్యువాత పడ్డారు. 2004లో వచ్చిన సునామీతో సుమారు 2,40,000 మంది వరకు అసువులు బాసారు. మరో 48,000 మంది కనిపించకుండా పోయిన విషయం విదితమే. ఈ సునామీ 14దేశాల వారిని ప్రభావితం చేసింది. అంతకు ముందు 1960 మేలోనూ, 1945 నవంబర్ లోనూ సునామీలు సంభవించాయి. జపాన్ కు చెందిన గోహి అనే రైతు 1985లో సముద్రం వెనక్కి వెళ్లడాన్ని గుర్తించాడు. శబ్ద తరంగాల్లో మార్పును గమనించాడు. దీంతో సునామీ రాబోతుందని గుర్తించాడు. ప్రజలకు హెచ్చరిక చేయడానికి తన వరిపొలం మొత్తాన్ని తగుల బెట్టాడు. ఈ మంటల ద్వారా ప్రజలు రానున్న ఉపద్రవాన్ని గుర్తిస్తారని భావించి రైతు ప్రజల ప్రాణ రక్షణకు పూనుకున్నాడు. ఇలా ఆయన ప్రేరణతో 'వరల్డ్ సునామ్ అవేర్నెస్ వచ్చింది. అప్పటి వరకు సునామీ పై ముందస్తు సమాచారం అందించే కేంద్రం ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేదు. దీంతో భారత ప్రభుత్వం కూడా తేరుకుని సునామీ హెచ్చరిక కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆ మేరకు అప్పటికే ఇంకాయిస్ ద్వారా మహా సముద్ర సమాచార సేవలు అందుతుండడంతో దీనికి అనుబంధం గానే సునామీ హెచ్చరిక కేంద్రం నెలకొల్పింది. 2005 నుంచి 2007 వరకు ఆపరేషన్ ప్రక్రియ కొనసాగింది. 2007లో పూర్తి స్థాయిలో "ఇండియన్ సునామీ ఎర్లీ వార్నింగ్ సిస్టం" కేంద్రంగా అవతరించింది. మత్స్యకారులకు ఉపయోగకర సేవల కోసం హైదరాబాద్ లో 1999లో ప్రగతినగర్ సమీపంలో పొటెన్షియల్ ఫిషింగ్ జోన్ ఎఎఫెడ్) గా ఇంకాయిస్ ఆవిర్భవించింది. సునామీకి ముందు మొదట సముద్రంలో భూమి కంపిస్తుంది. అలా భూప్రకంపనలు జరిగిన 5౼6 నిమిషాలకు ఇంకాయిస్ కు సమాచారం అందుతుంది. సముద్ర భూభాగంలో అమర్చిన సిస్మో మీటర్ల ఆధారంగా శాటిలైట్ ద్వారా భూకంపనలు జరిగిన సమాచారం ఇంకాయిస్ కు చేరుతుంది. ఆ తర్వాత భూకంపం ప్రభావంతో సునామీ ఉత్పన్నమయ్యే అవకాశం ఉందా? లేదా? అనే దానిపై దృష్టి సారిస్తారు. సముద్ర జలాలకు కొద్ది కి.మీ దూరంలో ఏర్పాటుచేసిన 'సునామీ బోయ్ నెట్వర్క్' పరికరాల ఆధారంగా కెరటాల ఎత్తు, వాయు దిశను పరిశీలించి సునామీని గుర్తిస్తారు. సునామీ అన్న పదం జపనీస్ భాషకు చెందింది. హార్బర్ కెరటం అని దీని అర్థం. సునామీలు ఏర్పడినప్పుడు రాకాసి అలలు100 అడుగుల ఎత్తు వరకు వెళతాయి. పసిఫిక్ మహా సముద్రంలో రింగ్ ఆఫ్ ఫైర్ కారణంగానే 80 శాతానికి పైగా సునామీలు సంభవిస్తున్నాయి. సునామీ అలలు గంటకి 805 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఒక జెట్ విమానం స్పీడ్ ఇది సమానం. ప్రపంచంలో జపాన్ తర్వాత అమెరికాలోని హవాయి, అలస్కా, వాషింగ్టన్, ఒరెగాన్, కాలిఫోర్నియాకు సునామీ ముప్పు ఎక్కువ. అందులో హవాయి దీవులకి ఉన్న ముప్పు మరెక్కడా లేదు. ప్రతీ ఏడాది అక్కడ సునామీ సంభవిస్తుంది. ప్రతీ ఏడేళ్లకి తీవ్రమైన సునామీ ముంచేస్తుంది. హిందూ మహాసముద్రంతో అనుబంధంగా ఉన్న 28 దేశాలకు సునామీ హెచ్చరికలు మన హైదరాబాద్ నుంచే వెళ్తుంటాయని చాలా మందికి తెలియని విషయం. సముద్రాల్లో ఏర్పడే భూప్రకంపనల నుంచి సునామీ రాక.. సముద్రపు అలల ఎత్తు.. వేగం.. వాటి తీవ్రత ఏమేర ఉంటుందో నిమిషాల్లో భారత్ తో పాటు ఆయా దేశాలకు చేరవేసే 'విజ్ఞాన వాహిని' భాగ్యనగర సొంతమనే విషయం గర్వకారణం. నగర కీర్తి కెరటంగా 'ఇంకాయిస్' (భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవా కేంద్రం) పరిఢ విల్లుతోంది. ప్రపంచంలో మూడు దేశాల్లో సునామీ హెచ్చరిక కేంద్రాలు ఉంటే అందులో హైదరాబాద్ లోని ఇంకాయిస్ ఒకటి. మిగతా రెండు ఇండోనేషియా, ఆస్ట్రేలియా దేశాల్లో ఉన్నాయి. సముద్రంలో చేపలు ఎక్కువగా లభ్యమయ్యే ప్రాంతాలను గుర్తించి వారికి చేరవేసే కేంద్రంగా మాత్రమే ఉండేది. ఆ తర్వాత కొద్ది కాలానికి "ఓషియన్ స్టేట్ పోర్కాస్ట్ సేవలను" ప్రారంభించింది. సముద్ర భాగంలో వాయు దిశ, అలల వేగం, వాటి ఎత్తు, ఉష్ణోగ్రత వివరాలను అందించే సేవలకు అంకురార్పణ చేసింది. సునామీ, సముద్ర విపత్తులపై ఇంకాయిస్ విస్తృతమైన అవగాహన కల్పిస్తోంది. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో సునామీ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. సునామీ వచ్చే సమయంలో సంకేతాలు ఏవిధంగా ఉంటాయి, ప్రకృతి పరంగా జరిగే మార్పులు, ప్రమాదం నుంచి బయట పడేందుకు అనుసరించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తోంది. ఆయా ఆధునిక పరికరాల సునామీ రాకను గుర్తించడమే కాకుండా తీరాన్ని ఎంత సమయంలో చేరుకుంటుంది. ఎంత ఎత్తులో కెరటాలు వస్తాయి, దాని తీవ్రత ఏమేర ఉంటుందో ఇంకాయిస్ అంచనా వేస్తుంది. అలా సేకరించిన సమాచారాన్ని జిల్లా స్థాయిలో ఉండే డిస్ట్రిక్ ఎమర్జెన్సీ సెంటర్లు, రాష్ట్ర స్థాయిలో ఉండే ఎస్ఈఓసీ (స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్), జాతీయ స్థాయిలో ఉండే ఎన్ డీ ఎంపి (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ), ఎంహెచ్ఎ (మినిస్ట్రీ ఆఫ్ హెూం సైన్సెస్) లకు వెబ్సైట్, మెయిల్, ఎస్ఎంఎస్ ల ద్వారా కేవలం పది నిమిషాల లోపే చేరవేస్తుంది. మూడు స్థాయిల్లో ఇంకాయిన్ సమాచారం అందిస్తుంది.